షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు   తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 31 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 31 july 2024 PAGES : 8 PRICE : 3/-



# హైడ్రాకు స్పెషల్ పవర్స్

- ప్రకృతి వనరులను కాపాడదానికి ఏకంగా హైడ్రా అన్న వ్యవస్థ సీఎం రేవంత్ ఆలోచన
- జనం స్పందన కూడా అంతకు మించి వస్తోంది
- కంప్లైంట్స్ రోజురోజుకూ పెరుగుతుండడంతో హైడ్రా పోలీస్ స్టేషన్, త్వరలోనే చట్టం కూడా తెచ్చే ఛాన్స్
- బడాబాబులు షేక్ అయ్యేలా సీన్ మారింది
- ఎవరు అడ్డొచ్చినా వినే పరిస్థితిలో హైడ్రా బుల్డోజర్ లేదు
- నోటీసులు ఇవ్వడం పాత పద్ధతి, అక్రమమని తేలితే చాలు కూల్చడమే హైడ్రా పని.

హైదరాబాద్

అభివృద్ధి జరగాలంటే కేవలం మనిషులే బాగుపడితే సరిపోదు. చుట్టూ ఉన్న ప్రకృతిని కాపాడుకుంటూ వెళ్లాలి. దాన్ని పట్టించుకోకపోతే ప్రకృతి రిటర్న్ గిఫ్ట్ ఏదో ఒక రూపంలో కచ్చితంగా ఇచ్చి తీరుతుంది. ఇటీవలి కాలంలో రెగ్యులర్ గా చూస్తున్న కరువు, వరదలు, భూతాపమే ఇందుకు ఉదాహరణ. సహజ వనరులు బాగుండాలి. అప్పుడే అందరం బాగుంటాం అన్నది గతంలో ఏ ప్రభుత్వాలూ పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు ప్రకృతి వనరులను కాపాడడానికి ఏకంగా హైడ్రా అన్న వ్యవస్థ సీఎం రేవంత్ ఆలోచనల నుంచి తొలిసారిగా వచ్చింది. జనం స్పందన కూడా అంతకు మించి వస్తోంది. కంప్లైంట్స్ రోజురోజుకూ పెరుగుతుండడంతో హైడ్రా పోలీస్ స్టేషన్, త్వరలోనే చట్టం కూడా తెచ్చే ఛాన్స్ కనిపిస్తోంది. అవును హైడ్రాకు హైపవర్స్ రాబోతున్నాయి. పెద్ద లక్ష్యంతో మొదలైన - మిగతా3లో

# మార్పు మంత్రం

- సెకండ్ కేడర్.. గులాబీ వ్యూహం
- మూడు ప్రాంతాలకు ముగ్గురు ఇన్‌చార్జులను నియమించాలని ప్లాన్
- ఒకపక్క ఎమ్మెల్యేల వలసలు.. ఇంకోవైపు నుంచి తరముకొస్తున్న స్థానిక ఎన్నికలు?
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో నైరాశ్యంలో కూరుకుపోయిన కార్యకర్తలు?
- అధికార పార్టీ తప్పులను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన కర్తవ్యం?
- తనను కలిసిన నేతలకు కర్తవ్య బోధ చేస్తూనే మరోవైపు నుంచి పార్టీలో అంతర్గత మార్పులు
- ఇక పార్టీలో నెంబర్ 2 లీడర్లు హరీశ్‌రావుకు ఉత్తర తెలంగాణ వ్యవహారాలను, కేటీఆర్‌కు సెంట్రల్ తెలంగాణ పార్టీ ఎఫైర్స్‌కు బాధ్యులుగా చేయాలని నిర్ణయించినట్లు సమాచారం
- మరో సీనియర్ నేత, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి దక్షిణ తెలంగాణ బాధ్యతలు

వరంగల్

ఒకపక్క ఎమ్మెల్యేల వలసలు.. ఇంకోవైపు నుంచి తరముకొస్తున్న స్థానిక ఎన్నికలు? అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో నైరాశ్యంలో కూరుకుపోయిన కార్యకర్తలు? ఆపరేషన్ ఆకర్ష్‌తో తొడగొడుతున్న కాంగ్రెస్‌ను నిలువరించాల్సిన అవసరం?. అధికార పార్టీ తప్పులను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన కర్తవ్యం? టోటల్‌గా పార్టీని పునర్నిర్మించాల్సిన పరిస్థితులు బీఆర్ఎస్‌లో కదలిక తెచ్చినట్లు కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత 8 నెలలుగా పార్టీ వ్యవహారాలను పెద్దగా పట్టించుకోని అధినేత కేసీఆర్? ఒక్కసారిగా మార్పు మంత్రం జపిస్తున్నారు. తనను కలిసిన నేతలకు కర్తవ్య బోధ చేస్తూనే మరోవైపు నుంచి పార్టీలో అంతర్గత మార్పులు మొదలుపెట్టారు. పార్టీని అన్ని రకాలుగా విస్తరించడం తోపాటు ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా నడుచుకోవాలని నిర్ణయించి? పార్టీ నేతలకు ఒక్కొక్కరికి ఒక్కో బాధ్యత అప్పగిస్తున్నారట. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రక్షాళన మొదలుపెట్టి? తన సమకాలీకుడు, రాష్ట్ర రాజకీయాల్లో అనుభవజ్ఞుడైన రావుల చంద్రశేఖర్‌రెడ్డికి - మిగతా3లో



# ప్రైవేట్ ఏజెన్సీలకు లైసెన్స్‌లు

- ప్రైవేట్ సెక్యూరిటీ వేతనంపై డిప్యూటీ సీఎం కీలక ప్రకటన
- రాష్టంలో నాలుగు లక్షల మంది ప్రైవేట్ ఏజెన్సీలు
- 1500 ఏజెన్సీలు పనిచెయ్యడం సంతోషం
- సెక్యూరిటీ ఏజెన్సీలు అనేక మందికి ఉపాధి కల్పించడం సంతోషం
- తెలంగాణ ప్రభుత్వం కూడా ఫిజికల్ సెక్యూరిటీలో పనిచేసే వారికి అండగా ఉంటుంది

హైదరాబాద్

హైదరాబాద్‌ను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్టంలో నాలుగు లక్షల మంది ప్రైవేట్ ఏజెన్సీలు ఉన్నాయన్నారు. 1500 ఏజెన్సీలు పనిచెయ్యడం సంతోషమన్నారు. సెక్యూరిటీ ఏజెన్సీలు అనేక మందికి ఉపాధి కల్పించడం సంతోషమన్నారు. - మిగతా3లో

# రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలకు పాల్పడటం దుర్మార్గం

- ప్రతిపక్షంపై కక్షతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్న రేవంత్ సర్కార్
- అభివృద్ధి కాంక్షను పక్కనబెట్టి, రాజకీయ కక్షతో ముందుకు వెళ్లడం గర్హనీయం
- స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద 33 జిల్లాల్లో మంజూరైన సుమారు రూ.10 వేల కోట్ల విలువ చేసే 34,511 పనులను రద్దు చేయడమే దీనికి నిదర్శనం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంపై కక్షతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలకు పాల్పడటం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. అభివృద్ధి కాంక్షను పక్కనబెట్టి, రాజకీయ కక్షతో ముందుకు వెళ్లడం - మిగతా3లో





# కూటమిలో కుంపటి

- కుల గణనపై 'ఇండియా'వైపు జేడీయూ మొగ్గు
- బిహార్ మాదిరిగానే దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టి అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించాలని ప్రతిపక్ష కాంగ్రెస్ సహా, ఇండియా కూటమి నేతలు డిమాండ్
- కుల గణన అంశాన్ని బీజేపీ పెద్దగా ప్రస్తావించక పోవడంపై జేడీయూ గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది.
- ఎన్డీయే ప్రభుత్వంలో కీలకంగా ఉన్న జేడీయూ

# బేషరతుగా విచారం వ్యక్తం చేస్తున్నా



- న్యాయవ్యవస్థపై అత్యంత విశ్వాసం ఉంది
- విలువలను విశ్వసించే తాను న్యాయవ్యవస్థను అత్యున్నతమైనదిగా భావిస్తూనే ఉంటా
- 'నా వ్యాఖ్యలు న్యాయవ్యవస్థను ప్రశ్నిస్తున్నట్టుగా కొందరు ఆపాదించారు.
- సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. దీనిపై ఎక్స్‌వేదికగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

# అక్రమ ఇసుక రవాణా కు పటిష్ఠ చర్యలు

**ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం - మల్లాపూర్ తహశీల్దార్**



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 30:** కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయంలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మండల స్థాయి అధికారులతో పాటు ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించామని మల్లాపూర్ తహశీల్దార్ వీర్ సింగ్ తెలిపారు. ఈ సమావేశంలో ట్రాక్టర్ అసోషియేషన్ సభ్యులతో మాట్లాడుతూ కమర్షియల్ ట్రాక్టర్స్ మాత్రమే అనుమతి పొందిన తర్వాత ఇసుకు రవాణా చేయుటకు అర్హత ఉంటుందని, ఇసుక రవాణా సమయంలో రెండు ఫ్లెక్సిలు ట్రాక్టర్ కు పెట్టుకొని ప్రభుత్వ అనుమతి పొందిన వే బిల్లుల తో ఇసుక రవాణా చేయాలని ఎమ్మార్వో సూచించారు . అదే విధంగా ప్రభుత్వంచే నడుపబడుచున్న మన ఇసుక యాప్ (మొబైల్ పోర్టల్ / లేదా ఆన్ లైన్) యందు తమ ట్రాక్టర్ ను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఇట్టి రిజిస్ట్రేషన్ చేసుకున్న ట్రాక్టర్ల కు మాత్రమే ప్రభుత్వ అనుమతితో ఇసుక రవాణా చేయుటకు అర్హత ఉంటుందని తెలిపారు. ఇక నుండి ఇసుక అక్రమ రవాణా జరిగితే మొదటి సారి ట్రాక్టర్ కు రూ. 25,000/ జరిమానా లారీ/ టిప్పర్ లకు రూ. 1,00,000 జరిమానా విధించబడుతుందని అన్నారు. రెండవసారి ఏ వెహికిల్ ఐనా ఇసుక అక్రమ రవాణా చేస్తే వాటిపై పోలీసు కేసు నమోదు చేయించి కోర్టు కు పంపబడుతుంది అని తెలిపారు. గ్రామంలో ఇండ్ల నిర్మాణం కొరకు బలహీన వర్గాల వారికి ఇసుక అందుబాటులో ఉన్న వాగులు ఇతర ప్రదేశములో నుండి ఉచిత ఇసుకను పంచాయతీ కార్యదర్శి తన గ్రామ పంచాయతీ పరిధిలో మాత్రమే అనుమతి ఇవ్వాలని తహశీల్దార్ వీర్ సింగ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ తో పాటు ఎస్సై కిరణ్ కుమార్ ట్రాక్టర్ అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు పట్టాదారు పాస్ బుక్ ఆధారంగానే రుణ మాఫీ చేయాలి

**తక్షణమే రైతులకు రైతు భరోసా విడుదల చేయాలి**

**ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి**

**బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు**



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 30:** రైతులకు పట్టాదారు పాస్ బుక్ ఆధారంగానే ప్రతి రైతుకు రెండు లక్షల రుణ మాఫీ చేయాలని అడ్డ గూడూరు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సైదులు మాట్లాడుతూ పాసు బుక్ ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేస్తానని ఇప్పుడు రేషన్ కార్డు ఆధారంగా రుణమాఫీ చేయడం సరికాదన్నారు. కుటుంబంలో ఎంతమంది ఉన్న పాస్ బుక్ ఆధారంగా రుణం తీసుకున్న రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు రైతు బంధు కు బదులుగా రైతు భరోసా పథకం కింద రైతులకు ఎకరానికి 15,000 రూపాయలు ఇస్తానని ఇంత వరకు ఇవ్వలేదన్నారు. రైతు భరోసా అమలు చేయకపోవడం వల్ల రైతులు వడ్డీ వ్యాపారస్తుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకొని అప్పులు చేసి ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు అమలు చేస్తానన్న గ్యారంటీ పథకాల హామీలన్నీ అమలు చేయాలని లేని యెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమలు చేపడతామన్నారు.

## నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి





**షణ్ముఖ వెలుగు కోరుట్ల క్రైం ప్రతినిధి ఆగస్టు 30:** కోరుట్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచి వద్ద గల జాతీయ రహదారి పై నిలువ ఉన్న వర్షం నీటిని మురికి కాల్వలోకి పంపిస్తూ కోరుట్ల పట్టణ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా వర్షం సైతం లెక్కచెయ్యకుండా కోరుట్ల పట్టణాన్ని పరిశుభ్రంగా మరియు పచ్చదనం గా చేయాలనే లక్ష్యంగా పట్టణాన్ని కంటికి రెప్పలా ఉదయం నుండి రాత్రి వరకు అహర్నిశలు తాను కష్టపడుతూ సిబ్బందితో పని చేయిస్తున్న కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి అయన తో పాటు సానిటరీ ఇన్ స్పెక్టర్ బాలే అశోక్ జువాన్ లు జగ్గల రమేష్ చిట్యాల రమేష్ ఇంచార్జి జువాన్ చిట్యాల నవీన్ లంక రాజేష్ తదితర సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపిన కోరుట్ల పట్టణ ప్రజలు

# బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్**



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 30:** బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సభ్యత్వాలతో గ్రామ గ్రామాన పార్టీని ఇంకా బలోపేతం చేయాలని బిజెపి శ్రేణులను కోరారు. సాధారణ సభ్యత్వ నమోదు కార్యక్రమం సెప్టెంబర్ లో ఉంటుందని అలాగే అక్టోబర్ లో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్లెం రాజు గౌడ్ పట్టణ ఉపాధ్యక్షులు ఐలి సందీప్ కుడికాల మురళి బోడపట్ల రాజశేఖర్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు పూల హనుమంతు ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సుక్క రాజు జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జహంగీర్ జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షుడు కంతుల శంకర్ జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బందెల సుభాష్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మల్ రెడ్డి నర్సింహా రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్ పులిపలుపుల మహేష్ పగడాల శ్రీనివాస్ పత్తి రాములు ద్వారపు వెంకటరమణ పేరపు ఆనంద్ పాశికంటి సంపత్ ఎలగందుల రమేష్ అమృతం నరసింహా పాశికంటి సోమయ్య పరమని స్వామి దాసి మహేష్ ఎలుగల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బండారి ప్రసాద్ బియ్యం అందజేత



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన గుళ్ళపల్లి కావ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని శుక్రవారం బండారి ప్రసాద్ ముదిరాజ్ తెలుసుకొని మృతురాలికి శ్రద్ధాంజలి ఘటించి ఆ కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. మానవ సేవే మాధవ సేవ అనే కార్యసిద్ధి తో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రసాద్ తెలిపారు. కావ్య కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు బంధువులు ప్రసాద్ చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండారి రాములమ్మ కావ్య పేరపు కొమురయ్య దంతూరి వెంకటేష్ శ్రీను శ్రీకాంత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ లో పర్యటించిన జిహెచ్ఎంసి మేయర్ గద్వాల



**గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై చెరువులు బేబీ పాండ్స్ సందర్శన**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 30:** వినాయక ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి జోన్ లో పలు చెరువులు బేబీ పాండ్ ల వద్ద ఏర్పాట్లను పలు అభివృద్ధి పనులను పరిశీలించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పర్యటించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని వెన్నెల గడ్డ కట్ట మైసమ్మ గాజుల రామారం సర్కిల్ పరిధి లోని చెరువులు బేబీ పాండ్స్ వద్ద నిమజ్జన ఏర్పాట్లు ను ఆమె వివిధ శాఖ అధికారుల తో కలిసి పరిశీలించారు. వినాయక నిమజ్జనం సమయం లో భక్తులకు ఎలాంటి సౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు ను వారం లోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. చెరువులు బేబీ పాండ్స్ వద్ద అవాంచనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని అలాగే వాహనాల పార్కింగ్ ఇబ్బంది లేకుండా చూడాలని బేబీ పాండ్స్ చుట్టూ బారికేడ్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం చేసిన విగ్రహాలను సంప్రదాయ పద్ధతి లో తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జనం లో పాల్గొననున్న సిబ్బందికి అవగాహన కల్పించాలని కోరిన మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా లైటింగ్ మొబైల్ టాయిలెట్స్ త్రాగు నీరు హెల్త్ క్యాంపు హెల్ప్ డెస్క్ అవసరమైన క్రేన్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మేయర్ ఆదేశించారు. జిహెచ్ఎంసి నిమజ్జన ఏర్పాట్లలో విధులలో పదివేల ఐదు వందల మంది సిబ్బంది పాల్గొంటున్నారని ఎప్పటికప్పుడు బేబీ పాండ్స్ వద్ద నిమజ్జనం చేసిన విగ్రహాలను తొలగించి జవహర్ నగర్ కు పంపిస్తామని మేయర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నరసింహ గాజుల రామారం డిప్యూటీ కమిషనర్ మల్లయ్య సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ భర్త సురేష్ రెడ్డి ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏఎమ్ హెచ్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ రాణి వేణి సుజాత



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 30:** మెట్ పల్లి పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వెల్లుల్ల రోడ్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేణి సుజాత సత్యనారాయణ మొక్కలు నాటారు. నేషనల్ హైవే డివైడర్ ల పైన చెట్లను కటింగ్ చేస్తుండగా పరిశీలించారు అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి వద్ద ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలు నాటాలని ఆరపేట శివారులో రోడ్డుకు ఇరువైపులా వంద మొక్కలను నాటుతున్నామని తెలిపారు మెట్ పల్లి మున్సిపాలిటీని పచ్చదనం గా తీర్చిదిద్దుతామని నేషనల్ హైవే డివైడర్ ల పై పెట్టిన మొక్కలను కటింగ్ చేస్తూ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని శాస్త్రి చౌరస్తాలో లిల్లీ పూలు వాటర్ ఫౌంటేన్ ను ఏర్పాటు చేశామని అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంటివద్ద నీటి నిల్వ ఉంచ వద్దని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డెంగ్యూ మలేరియా వ్యాధులు రాకుండా ఆంటీ లార్వా స్ప్రే ప్రతిరోజు ఫాగింగ్ చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ డి ఈ నాగేశ్వరరావు సానిటేషన్ ఇన్ స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ మహేష్ శేఖర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మహాదేవపూర్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విస్తృత పర్యటన



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి ఆగస్టు 30:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు మండల తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి అక్కడ జరుగుతున్న నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించి త్వరగా పనులు పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులకు సూచించారు భవన నిర్మాణంలో జాప్యం జరుగుతుందని కాంట్రాక్టర్ ను తొలగించి వేరే కాంట్రాక్టర్ కు టెండర్ ఇవ్వాలని ఆదేశించారు. అటవీ రెవెన్యూ భూముల జాబితా సమర్పించాలని అన్నారు అనంతరం ప్రాథమిక పాఠశాల ను పరిశీలించారు ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులకు సూచించారు.

## జీడిమెట్లలో భాగ్యనగర్ గ్యాస్ పైప్ లైన్ లీకేజీ

**చెలరేగిన మంటలు తప్పిన పెను ప్రమాదం**



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 30:** పైప్ లైన్ లీకేజీ కారణంగా అర్ధరాత్రి భాగ్యనగర్ గ్యాస్ లీకేజి కావడంతో మంటలు చెలరేగిన ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జీడిమెట్ల పారిశ్రామిక వాడ రామ్ రెడ్డి నగర్ లో తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో భాగ్యనగర్ గ్యాస్ ఏజెన్సీ కి చెందిన పైప్ లీకేజి అయ్యి మంటలు రావడంతో చుట్టూ పక్కల కంపెనీలలో పని చేసే కార్మికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. రోడ్డు మీద వెళ్లే ప్రయాణికులు దగ్గరలో ఉన్న వాటర్ ట్యాంకర్ ల సహాయంతో మంటలు అదుపు చేసే ప్రయత్నం చేశారు. సమాచారం అందుకున్న జీడిమెట్ల ఫైర్ స్టేషన్ సిబ్బంది పక్కన ఉన్న పరిశ్రమలకు మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు. వెంటనే భాగ్య నగర్ గ్యాస్ సిబ్బందికి సమాచారం అందించటం తో వారు వెంటనే గ్యాస్ సప్లయ్ వాల్ ఆఫ్ చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దీంతో ఆందోళనకు గురయిన పరిశ్రమ యజమానులు అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## శామీర్ పేట ఎస్సై మునీందర్ కు వీడ్కోలు సన్మానం



**షణ్ముఖ వెలుగు మేడ్చల్ ప్రతినిధి ఆగస్టు 30:** బదిలీపై వెళ్లిన ఎస్సై మునీందర్ ను ఎస్సైలు కానిస్టేబుల్ లు ఘనంగా వీడ్కోలు సన్మానం చేశారు. శామీర్ పేట పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా మునీందర్ విధులు నిర్వహిస్తూ ఇటీవల సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని నార్సింగ్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా శామీర్ పేట ఎస్సై మునీందర్ ను ఎస్సైలు హారిక దశరథ్ పరశురాం హెడ్ కానిస్టేబుళ్లు అభినందిస్తూ ఘనంగా వీడ్కోలు సన్మానం చేశారు.

## మహా లక్ష్మి అమ్మవారికి మొక్కులు చెల్లించిన మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘం కుటుంబాలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 30:** మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా స్థానిక మహాలక్ష్మి దేవాలయంలో మొక్కులు చెల్లించి చల్ల వార్చి అమ్మ వారికి నైవేద్యాలు సమర్పించారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో పట్టణ ఆర్యవైశ్యులందరం మహాలక్ష్మి పోచమ్మ లకు మొక్కులు చెల్లించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు కార్యదర్శి ఎలిమి రవి కోశాధికారి లక్ష్మీనారాయణ సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ వాసవి దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్ వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ సేవాదళ్ అధ్యక్షులు దొంతుల సంతోష్ యువజన సంఘం అధ్యక్షులు చకినం కేదార్ నాథ్ సాంస్కృతిక కమిటీ అధ్యక్షులు చింత లవ కుమార్ ఆర్యవైశ్య మహిళా మండలి కార్య వర్గ సభ్యులు ఎలగందుల వైశాలి పాంపట్టి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ పై రిటైర్డ్ జడ్జి తో కమిటీ వేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ఎంఐపిఎస్ వినతి



**షణ్ముఖ వెలుగు జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 30:** మాలల ఐక్య పోరాట సమితి జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ఇటీవల సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని సెక్రటేరియట్ లో గురువారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి డిప్యూటి సిఎం మల్లు బట్టి విక్రమార్క కు మాలల ఐక్య పోరాట సమితి జగిత్యాల జిల్లా సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టికల్ 341 (1) ప్రకారం రిజర్వేషన్లు యధావిధిగా కొనసాగించాలని కోరారు. అదేవిధంగా క్రిమి లేయర్ అంశాన్ని ఎస్సీలకు వర్తింప చేయకూడదని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ జనాభా గణన పూర్తి చేసి అందుకు అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్ లను 22% కు పెంచాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఒకసారి ఎస్సీ వర్గీకరణ చేసి మాలలకు తీవ్ర అన్యాయం చేశారని, అన్ని కులాల వారికి కుల వృత్తులు ఉన్నాయి ఒక్క మాలలకు మాత్రం కుల వృత్తి లేదని మాల ల్లో విద్యావంతులు చాలా మంది ఉన్నారని వారికి తగిన ప్రోత్సాహం ఇచ్చి సమాజానికి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. ప్రస్తుతం వైద్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా నేతృత్వంలో వేసిన ఉప కమిటీ కాకుండా హైకోర్టు రిటైర్డ్ జడ్జి లేదా సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ వేసి మాలలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మద్దెల నారాయణ బొల్లం విజయ్ నకుమల్ల లక్ష్మీనారాయణ చిత్తారి ప్రభాకర్ కారంగుల వసంతరావు మ్యాదరి శ్రీహరి ఉరుమడ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి కాల్పులు.. 15 మంది అరెస్టు





**గాజుల రామారం కాల్పుల కేసును ఛేదించిన పోలీసులు**

**పరారైన నిందితుల్ని పట్టుకుని జైలుకు తరలింపు**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 30:** సమాజంలో సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ గాజుల రామారం లో తుపాకీ కాల్పుల కేసును పోలీసులు ఛేదించారు. ఈ వివరాలను శుక్రవారం బాలానగర్ డీసీపీ కార్యాలయంలో మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. జీడిమెట్ల పోలిస్ స్టేషన్ పరిధిలోని గాజుల రామారం లో ఈనెల 27 అర్ధరాత్రి పూర్ణిమ అనే మహిళ ఇద్దరు వ్యక్తులతో కలసి బైక్ మీద వెళ్తుండగా పెట్రోల్ అయిపోయింది. బార్ వద్ద పెట్రోల్ చోరి చేస్తుండగా ఇరు వర్గాల మధ్య గొడవ జరిగింది. తుపాకీ తో కాల్చిన నరేష్ బృందం పరారు అయ్యారు. కాల్పుల ఘటన పై కేసు నమోదు చేసుకున్న జీడిమెట్ల పోలీసులు బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేసి కూకట్ పల్లి వద్ద నరేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనితో పాటు గొడవలో పాల్గొన్న 15 మంది నిందితులు సో హెల్ నరేందర్ ఉజ్వల్ అఖిలేష్ నిశాంత్ ల తో పాటు తుపాకీ కొనుగోలుకు సహకారం అందించిన సమీర్ కిరణ్ బుగ్గప్ప జగ్గుపా లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. రేష్ వద్ద బీహార్ కంట్రీ మేడ్ తుపాకీ 86 బుల్లెట్లు స్వాధీనం కాల్పుల కేసులో నిందితుల వద్ద నుండి ఒక ఇల్లీగల్ దేశీయ తుపాకీ,87 రౌండ్ల బుల్లెట్లు 3 కార్లు,ఒక ద్వి చక్ర వాహనం స్వాధీన పరుచుకున్నామని వెల్లడించారు. కుత్బుల్లాపూర్ మల్లంపేట్ కు చెందిన నరేష్ అనే వ్యక్తి పై దుండిగల్ పోలీస్ స్టేషన్ లో 4 కేసులు సంగారెడ్డి పోలీస్ స్టేషన్ లో 3 కేసులు నేర చరిత్ర ఉందని పోలీసులు తెలిపారు. నిందుతుడు నరేష్ ను పట్టుకున్నాక పలు ల్యాండ్ సెటిల్మెంట్ లలో నిందితుడు సూత్రధారిగా ఉండి భయభ్రాంతులకు గురి చేశాడని అతను జన సమూహం లో తుపాకీ తీసి కాల్చి నందుకు అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నందుకు కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. నరేష్ ఆగడాల పై మరి కొందరు పోలీసులకు




ఫిర్యాదు చేస్తున్నారని వెల్లడించారు. కాల్పుల కేసులో అతనికి సహకరించిన వారిని కూడా అదుపులోకి తీసుకుని విచారించగా నెల రోజుల క్రితం బీహార్ నుండి దొంగతనంగా తుపాకీ తో పాటు వంద బుల్లెట్లు కొనుగోలు చేశారని తెలిపారు. ఇతని పై రౌడి షీట్ తో పాటు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని పోలీసులు తెలిపారు

# కాకర వాయి గ్రామంలో అంగరంగా వైభవంగా కనక దుర్గమ్మ జాతర





**వంశపారంపర్యంగా జాతరలో మొదటి బండి లక్కరాజు వంశీయులది**

**మున్నూరు కాపుల ఆధ్వర్యంలో ఊరి పొలిమేర వద్ద మేకపోతు బలి సాంప్రదాయం**

**వనంలో జనం సందడి వనభోజనాలకు వెళ్లిన జనం**

**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి ఆగస్టు 30:** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం కాకర వాయి గ్రామంలో ప్రతి ఏటా అత్యంత వైభవంగా శ్రావణమాసం చివరి వారంలో కనకదుర్గమ్మ జాతరను ఆలయ ధర్మకర్త లక్కరాజు ప్రసాదరావు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టే అంటూ రైతులు ఉత్సాహ భరితంగా దాదాపు మూడు వందల కు పైగా బండ్లు కట్టి అమ్మ వారి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తజన సందోహం గా మారింది. మొదటి బండి వంశపారంపర్యంగా వస్తున్న లక్కరాజు వంశీయుల బండి ముందుంటుంది. ఎప్పటి లాగే ఈ సంవత్సరం కూడా లక్కరాజు వంశీయుల వారసుడు ప్రసాద్ ప్రవీణ్ లు పాల్గొని సొంత ఖర్చులతో జాతర నిర్వహించారు. మున్నూరు కాపు వంశీయుల చేతిలో సంప్రదాయ బద్ధంగా మేకపోతు బలి ఇచ్చి జాతరను ప్రారంభిస్తారు. కనకదుర్గమ్మ కు మొక్కులు చెల్లించిన భక్తులు అనంతరం వారి వారి వ్యవసాయ క్షేత్రాలకు వారే వనభోజనాలకు వెళ్లడం అక్కడ అనాదిగా వస్తున్న సంప్రదాయం. శుక్రవారం కాకర వాయి లో నిర్వహించిన కనక దుర్గమ్మ జాతరకు భక్తులు భారీగా జనం తరలి వచ్చారు. దాదాపు వంద సంవత్సరాల నుంచి కనకదుర్గమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు స్థానికులు పేర్కొన్నారు.

**సాంప్రదాయ బద్ధంగా జాతర నిర్వహణ**

కాకర వాయి గ్రామ వాసులు లక్కరాజు నారాయణరావు వంశీయులు ప్రసాదరావు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలోనే కనకదుర్గమ్మ జాతర నిర్వహిస్తారు. గ్రామంలోని వారు వేరే ప్రాంతాల్లో స్థిరపడిన వారు కూడా ఎక్కడ ఉన్నా జాతరకు వచ్చి తీరుతారు గ్రామస్థులు బంధువులతో కలిసి ఆనందంగా జాతరను జరుపుకుంటారు. దుర్గమ్మ గుడికి సమీపంలో రోడ్డుకు అడ్డంగా మామిడి తోరణాలు ఏర్పాటు చేసి గొల్ల కురుమల ఇంటి నుండి ఇచ్చిన గొర్రెపోతును మున్నూరు కాపు వంశీయులు మామిడి తోరణం వద్ద పొలిమేరలో గొర్రె పోతు బలి ఇవ్వడం ఆ ఊరి ఆచారం గుడి చుట్టూ ఉన్న దాదాపు 20 ఎకరాల చుట్టూ ఎడ్ల బండ్లు తిరుగాయి.లక్కరాజు వంశీయులు ప్రసాద్ రావు పులిహోర అన్నదానం జరిపించారు. తాడికొండ ఆంజనేయులు బోనగిరి మధు ప్రసాదరావుకు సహకరించారు. గ్రామంలో పార్టీలకతీతంగా ఊరంతా కలిసి ఆట పాటలతో యువకులు నృత్యాలతో డప్పు చప్పుళ్లతో ఊరేగింపు గా వెళ్లారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ గుడి వద్దకు చేరుకొని మొక్కులు చెల్లించారు.భక్తి భావంతో అమ్మవారి దర్శనం చేసుకున్నారు. మహారాజులు డప్పు చప్పుళ్లతో నాట్యం చేస్తూ గుడి చుట్టూ మూడు సార్లు తిరిగి ఎడ్లబండ్లు తో పిల్లాపాపలతో వనభోజనాలకు వెళ్లారు.

## వేములవాడ ఆలయ అభివృద్ధికి యాభై కోట్లు కేటాయించిన సియం రేవంత్ రెడ్డి





**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఆగస్టు 30:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం అందించారు. ఆలయ అభివృద్ధి పనుల కోసం రూ. 50 కోట్లు కేటాయించి నందుకు విప్ ఆది శ్రీనివాస్ ఆలయ అర్చకులు అధికారులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయ విస్తరణ ప్రణాళికలు నమూనా పై శృంగేరి పీఠం అనుమతి తీసుకోవలసి ఉందని వివరించగా వెంటనే అనుమతి తీసుకుని అందుకు సంబంధించిన పనులను చేపట్టాల్సిందిగా ముఖ్యమంత్రి చెప్పారు. సీఎంను కలిసిన వారిలో వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్ స్థపతి వల్లి నాయగం ఈఈ రాజేష్ డీఈఈ రఘునందన్ ఆలయ ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ ఇతర ముఖ్యులు ఉన్నారు.

# కూటమిలో కుంపటి

**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కుల గణన జరపాలని డిమాండ్లు వెలువెత్తుతున్న వేళ.. అధికార ఎన్డీయేలో ఈ అంశం కుంపట్లు రాజేస్తోంది. బిహార్ సీఎం నితీశ్ కుమార్‌కి చెందిన జేడీయూ ఎన్డీయే ప్రభుత్వంలో కీలకంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే కుల గణన అంశాన్ని బీజేపీ పెద్దగా ప్రస్తావించక పోవడంపై జేడీయూ గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. బిహార్ మాదిరిగానే దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టి అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించాలని ప్రతిపక్ష కాంగ్రెస్ సహా, ఇండియా కూటమి నేతలు డిమాండ్ చేస్తున్నారు. తాజాగా ఎన్డీయే కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జేడీయూ సైతం ఇదే డిమాండ్‌ని తెరపైకి తెచ్చింది. ఓబీసీల సంక్షేమంపై ఏర్పాటు చేసిన పార్లమెంటు కమిటీలో జేడీయూ గురువారం చేరింది.

**వివరాలు..**

డీఎంకే సభ్యుడు టీఆర్ బాలు, బీజేపీ సభ్యుడు గణేష్ సింగ్ అధ్యక్షతన జరిగిన కమిటీ తొలి సమావేశంలో ఎజెండాలో



మొదటి అంశంగా "కుల గణన"ను చేర్చాలని కాంగ్రెస్ సభ్యుడు మాణిక్కం ఠాగూర్ ప్రతిపాదించారు. దీనిని తృణమూల్ కాంగ్రెస్ (%uవీజ%) సభ్యుడు కళ్యాణ్ బెనర్జీ బలపర్చారు. ఈ ప్రతిపాదనకు జేడీయూ సభ్యుడు గిర్ధారి యాదవ్ మద్దతు ఇవ్వడం చర్చనీయాంశం అయింది. కులగణన అంశంపై కమిటీ చర్చించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. కుల గణనను నిర్వహించాలని కోరుతూ కమిటీ అధికారికంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు లేఖ రాయాలని టీఎంసీ సభ్యుడు కళ్యాణ్ బెనర్జీ సిఫార్సు చేశారు. అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (%చీణూ%)లో భాగమైన %జీణ(ఖ%) దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేస్తోంది. బిహార్‌లో గతేడాది కుల గణన నివేదికను నితీశ్ సర్కార్ విడుదల చేసింది. ఆ లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 13 కోట్లు. ఇందులో ఇతర వెనుకబడిన కులాల వారు(ఓబీసీలు) 27.12 శాతం, అత్యంత వెనుకబడిన వర్గాల వారు(ఈబీసీలు) 36.01 శాతం, షెడ్యూల్డ్ కులాల(%ూజ%) వారు 19.65 శాతం, షెడ్యూల్డ్ తెగలవారు(%ూు%) 1.68 శాతం ఉన్నారు. అగ్రవర్ణాల జనాభా సంఖ్య 15.52 శాతంగా ఉంది. ఓబీసీలు 27.12 శాతం, ఈబీసీలు 36.01 శాతం కలుపుకొని బీసీలు 63.13 శాతం మంది ఉన్నారు.

# కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో గవర్నర్ కీలక భేటీ.. బెంగాల్‌పై నివేదిక

**కోల్‌కతా :** కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో పశ్చిమ బెంగాల్ గవర్నర్ సి.వి.ఆనంద్ బోస్ శుక్రవారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కోల్‌కతాలో చోటు చేసుకున్న తాజా పరిస్థితులపై ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తుంది. అలాగే ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రైయినీ వైద్యురాలిపై హత్యాచార ఘటన నాటి నుంచి నిన్న మొన్నటి బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన బంద్ వరకు జరిగిన వరుస పరిణామాలపై మంత్రి అమిత్ షాకు గవర్నర్ బోస్ నివేదిక అందజేసినట్లు సమాచారం. గురువారం సాయంత్రం గవర్నర్ ఆనంద్ బోస్ న్యూఢిల్లీ చేరుకున్నారు. గత వారం ఢిల్లీ పర్యటనలో భాగంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతోపాటు ఉప రాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్‌తో బెంగాల్ గవర్నర్ బోస్ వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బెంగాల్‌లో ట్రైయినీ వైద్యురాలి హత్యాచార ఘటనతోపాటు తదానంతరం చోటు చేసుకున్న పరిణామాలను వారికి గవర్నర్ వివరించిన సంగతి తెలిసిందే. ఆగస్ట్ 8వ తేదీ రాత్రి ఆర్ జీ కర్ మెడికల్



కాలేజీ ఆసుపత్రిలో విధులకు ట్రైయినీ వైద్యురాలి హాజరయింది. ఆ రోజు తెల్లవారుజామున అంటే ఆగస్ట్ 9 తేదీ విశాంత్రి తీసుకునేందుకు సెమినార్ హాల్‌లోకి వెళ్లింది. ఆ రోజు ఉదయం సెమినార్ హాల్‌లో అర్ధనగ్నంగా ఆమె మృతదేహం పడి ఉండడాన్ని ఆసుపత్రి సిబ్బంది గుర్తించారు. ఈ వైద్యురాలి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీంతో దేశవ్యాప్తంగా వైద్య సిబ్బంది ఆందోళనకు దిగారు. ఈ ఘటనలో నిందితుడు సంజయ్ రాయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వైద్యురాలి హత్యాచార ఘటన నేపథ్యంలో మమతా బెనర్జీ ప్రభుత్వంపై నిరసనలు అయితే వెల్లువెత్తాయి. మరోవైపు ఈ కేసు దర్యాప్తు సీబీఐకి అప్పగిస్తూ కోల్‌కతా హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంకోవైపు ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ.. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఛలో సెక్రటేరియట్‌కు విద్యార్థి సంఘులు పిలుపు నిచ్చాయి. ఆ క్రమంలో ర్యాలీలోపాల్గొన్న వారిపై పోలీసులు వ్యవహరించిన వైఖరికి నిరసనగా బీజేపీ 12 గంటల పశ్చిమ బెంగాల్ బంద్‌కు పిలుపు నిచ్చింది. ఈ బంద్ సైతం హింసాత్మకంగా మారిన విషయం విధితమే. అదీకాక వైద్యురాలి మృతిపై ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిన పట్ల సర్వత్ర విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి.

# ఇండియా చేతిలో మరో బ్రహ్మాస్త్రం

**బెంగళూరు :** ప్రపంచంలో భారత్ ప్రభావవంతమైన శక్తిగా ఎదుగుతోంది. అంతర్జాతీయ వేదికలపై భారత్ అభిప్రాయానికి వేయిటేజీ కూడా పెరుగుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. అగ్ర దేశాలు కూడా భారత్ అంటే ఆచి తూచి అడుగేస్తున్నాయి. చివరికి, సుదీర్ఘంగా కొనసాగుతున్న యుద్ధాన్ని సైతం భారత్ ఆపగలదనే అభిప్రాయానికి వచ్చేశాయి అన్ని దేశాలు. ఇలాంటి వాతావరణం మధ్య భారత్ తన సొంత రక్షణ వ్యవహారాలపై కూడా సీరియస్‌గానే ఉంది. ఇది యుద్ధాల యుగం కాదని సూచిస్తున్నప్పటికీ.. పక్కలో బల్లెం లాంటి పాకిస్తాన్, చైనాలను తేలికగా తీసుకోలేని పరిస్థితి ఉంది. కాబట్టి, సరిహద్దుల్లో చొరబాట్లను, శత్రువులను అడ్డుకోడానికే కాక.. వివిధ ఆపరేషన్లలో దేశ విద్రోహులను కూడా అరికట్టాల్సిన అవసరం ఉంది. దీని కోసం భారత్ సైన్యానికి మరింత ఆయుధ సహకారం అవసరం ఉంది. ఇప్పటికే, భారత్ స్వయంగా తయారు చేస్తున్న రైఫిళ్లు ఉండగా.. అంతకుమించిన అవసరం ఉండగా.. తాజాగా అమెరికా నుండి 73 వేళ సిగ్ సాయర్ 716 రైఫిళ్లను కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదిరింది.ఫిబ్రవరి 2019లో రూ.700 కోట్ల ఒప్పందం కింద సేకరించిన 72 వేల 400 ఎస్ఐజీ-716 అస్సాల్ట్ రైఫిల్స్‌లో 66 వేల 400 తుపాకులను భారత్ సైన్యం ఇప్పటికే అందుకుంది. అయితే, అమెరికాకు చెందిన సిగ్ సాయర్ కంపెనీ నుండి మరో 73 వేల ఎస్ఐజీ 716 రైఫిల్స్ కోసం రెన్యువల్ ఆర్డర్‌పై భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఇటీవల సంతకం చేసింది. ఈ కొత్త కొనుగోలుకు సంబంధించిన డెలివరీలు 2025 చివరి నాటికి పూర్తవుతాయని తెలుస్తోంది. అయితే, ఈ ఒప్పందం 2024 జూన్‌లోనే ఖాయమయ్యింది. కాగా, కాంట్రాక్ట్ ముగిసిన 18 నెలలలోపు డెలివరీ చేయాల్సి ఉంది. భారత సైన్యాన్ని ఆధునీకరించే ప్రయత్నంలో మరిన్ని కొనుగోళ్లకు భారత్ ఆసక్తి చూపిస్తున్న తరుణంలో ఈ డీల్ చాలా ప్రత్యేకంగా నిలుస్తోంది. భారత రక్షణ మంత్రిత్వ శాఖలో ఆధునీకరణ లక్ష్యాల వల్ల ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద సైన్యంగా ఉన్న భారత్‌కు వీటిని విక్రయించడం



గర్వంగా ఉందని సిగ్ సాయర్ కంపెనీ ప్రెసిడెంట్, సీఈఓ రాన్ కోహెన్ వెల్లడించారు. 716 మోడల్ రైఫిల్స్, ఇప్పటికే పలు సంఘర్షణ ప్రాంతాల్లో తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్నాయి. పాకిస్తాన్‌తో ఉన్న లైన్ ఆఫ్ కంట్రోల్ నుండి చైనాతో ఉన్న వాస్తవ నియంత్రణ రేఖ వరకు.. అలాగే, జమ్మూ కశ్మీర్‌లో తిరుగుబాటు నిరోధక కార్యకలాపాలలో కూడా ఇవి కీలకంగా పనిచేశాయి. ఇక, తాజాగా ఆర్డర్ చేస్తున్న 73 వేల అదనపు రైఫిళ్లతో భారత సైన్యంలోని మొత్తం సిగ్ సాయర్ రైఫిల్స్ సంఖ్య సుమారు లక్షా 45 వేల 400కి చేరుకుంటుంది. ఇది భారతదేశ ఫ్రంట్‌లైన్ సైనికుల ఫైర్‌పవర్‌ను గణనీయంగా పెంచుతుంది. అయితే, మరిన్ని సిగ్ సాయర్ రైఫిల్‌లను కొనుగోలు చేయాలనే నిర్ణయం కేవలం సంఖ్యకు మాత్రమే సంబంధించినది కాదు. ఇది ఎస్ఐజీ 716 ఆయుధం పనితీరు, విశ్వసనీయతకు కూడా సంబంధించినదని భారత రక్షణ దళాలు చెబుతున్నాయి.ఇక, ప్రస్తుతం వాడుకలో ఉన్న స్వదేశీ తుపాకి ఇన్సాస్ రైఫిల్స్‌ను మరో ఆధునిక రైఫిల్‌తో భర్తీ చేయాలని సైన్యం చాలా కాలంగా అనుకుంటోంది. ఇందులో భాగంగానే, ఇటీవల 66 వేల 400 ఎస్ఐజీ 716 రైఫిళ్లను సైన్యం అందుకుంది. ప్రస్తుతం, వీటిని తిరుగుబాటు నిరోధక కార్యకలాపాలలో పాల్గొన్న ఫ్రంట్‌లైన్ దళాలకు అందించారు. అలాగే, రష్యన్ ఏకే -203 రైఫిల్స్‌కు సంబంధించి బుల్ లైసెన్స్ తయారీకి అవసరమైన భారీ అవసరం ఉన్న తరుణంలో.. ఏకే-203 ఒప్పందంలో ఎక్కువ జాప్యం జరుగుతున్నందు వల్ల, సైన్యం ఎస్ఐజీ-716 రైఫిళ్లను తిరిగి కొనుగోలు చేయాలని నిర్ణయించుకుంది. ఎస్ఐజీ 716 రైఫిల్స్ కొంత మేరకు ఉండటం సైన్యానికి బలం చేకూరస్తుందనే ఆలోచనలో భారత్ ఈ నిర్ణయం తీసుకుంది.సిగ్ 716 రైఫిల్స్ ప్రపంచవ్యాప్తంగా అనేక ఇతర సైనిక దళాలు కూడా ఉపయోగిస్తున్నాయి. యూఎస్ మిలిటరీ, స్పెషల్ ఆపరేషన్స్ ఫోర్సెస్‌తో సహా చాలా దేశాలు వాడుతున్న ఈ సిగ్ సాయర్ రైఫిల్ వాటి ఖచ్చితత్వం, నాణ్యత, విశ్వసనీయతను తెలియజేస్తున్నాయి. పోర్చుగల్, థాయ్‌లాండ్, వియత్నాం వంటి దేశాల్లోని భద్రతా దళాలు కూడా సిగ్ సాయర్ రైఫిల్స్‌ను ఇష్టపడుతున్నాయి. ఇలాంటి రైఫిల్ కంపెనీతో భారత్ చేసుకున్న ఈ భాగస్వామ్యం.. సిగ్ సాయర్ బ్రాండ్‌పై ప్రపంచ నమ్మకాన్ని నొక్కి చెప్పడంతో పాటు భారత సైన్యం అంతర్జాతీయ సైనిక ప్రమాణాలను కలిగిఉండటాన్ని హైలైట్ చేస్తుంది. ఇక, భారత్ అమెరికాతో తన రక్షణ సంబంధాలను బలోపేతం చేయడం కొనసాగిస్తున్న తరుణంలో.. ఈ అదనపు రైఫిల్స్ కొనుగోలు కేవలం వ్యూహాత్మక నిర్ణయంగా మాత్రమే కాకుండా.. ప్రపంచ వేదికపై భారత్ కీలక ప్లేయర్‌గా తన స్థానాన్ని బలోపేతం చేసే వ్యూహాత్మక చర్యగా తెలుస్తోంది.ఇటీవల అమెరికా పర్యటన నుండి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తిరిగి వచ్చిన తర్వాత ప్రకటించిన ఈ కొనుగోలు అంశం కీలకమైన సమయంలో జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ సెప్టెంబర్‌లో అమెరికాను సందర్శించనున్న తరుణంలో.. ఎస్ఐజీ-716 రైఫిల్స్ కొనుగోలు నిర్ణయం భారత్, అమెరికా మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపరుస్తున్నాయని రుజువు చేస్తోంది. ఇరు దేశాల మధ్య రక్షణ భాగస్వామ్యం.. భవిష్యత్ సహకారాలకు మార్గం సుగమం చేస్తుంది. అలాగే, భారత్ చుట్టూ పెరుగుతున్న భద్రతా సవాళ్ల నేపథ్యంలో భారతదేశం సైనిక పరంగా పూర్తిగా సంసిద్ధతతో ఉండటాన్ని సూచిస్తోంది. అయితే, అమెరికా నుండి కొంటున్న ఎస్ఐజీ -716 రైఫిల్స్? గతంలో రష్యా నుండి కొనుగోలు చేసిన ఏకే-203తో సరితూగుతాయా అన్నది మాత్రమే ఇప్పుడు కొంత చర్చకు దారితీసింది.

## వైద్యురాలి తల్లిదండ్రులకు అర గంటలో మూడు ఫోన్ కాల్స్





**కోల్‌కతా, ఆగస్ట్ 30:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఆర్ జీ కర్ మెడికాల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రైయినీ వైద్యురాలి హత్యాచారం కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటన జరిగి 21 రోజులయింది. ఆమె మృతిపై దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఇంకా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ట్రైయినీ వైద్యురాలి మృతికి సంబంధించి పలు భయంకరమైన వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. తమ కుమార్తె మృతిపై ఆసుపత్రి సిబ్బంది వ్యవహరించిన తీరు పట్ల మృతిరాలి తల్లిదండ్రులు పలు సందేహాలు వ్యక్తం చేశారు. ఆగస్ట్ 9వ తేదీ ఉదయం కేవలం అరగంట వ్యవధిలో ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి నుంచి తమకు మూడు ఫోన్ కాల్స్ వచ్చాయని తెలిపారు. మొదటి ఫోన్ కాల్‌లో తమ కుమార్తె ఆరోగ్య పరిస్థితి బాగోలేదని.. వెంటనే ఆసుపత్రికి రావాలని చెప్పారన్నారు. తమ కుమార్తెకు ఏమైందంటూ ఆందోళనగా ఫోన్‌లో కోరగా.. తాను వైద్యురాలిని కాదని.. అసిస్టెంట్ సూపరింటెండెంటంటూ అవతలి వ్యక్తి స్పష్టం చేశారన్నారు. ఆ వెంటనే మరో ఫోన్ కాల్ వచ్చిందని.. తమ కుమార్తె అరోగ్యం ఎలా ఉందని ప్రశ్నించే లోపే.. ముందు ఆసుపత్రిలోని ఛాతీ విభాగానికి రావాలని ఫోన్ చేసిన వారు సూచించారన్నారు. ఆ కొద్ది సేపటికే మరో ఫోన్ కాల్ వచ్చిందని.. తమ కుమార్తె మరణించిందన్నారు. అదీ కూడా ఆమె ఆత్మహత్య చేసుకుని మృతి చెందిందని చెప్పారంటూ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఘటన జరిగే ముందు రోజు అంటే ఆగస్ట్ 8వ తేదీ రాత్రి 11.30 గంటలకు తమ కుమార్తెతో తాను మాట్లాడానని ఈ సందర్భంగా ఆమె తల్లి గుర్తు చేసుకున్నారు. ఆ మరునాడే తన కుమార్తె మరణ వార్త వినాల్సి వచ్చిందన్నారు. వైద్యురాలిపై హత్యాచారం అనంతరం తమ పట్ల ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ సిబ్బంది వ్యవహరించిన తీరుపై తల్లిదండ్రులు కోర్టును ఆశ్రయించారు. తమ కుమార్తె మృతి చెందిన వెంటనే తమకు సమాచారం ఇవ్వలేదన్నారు. అలాగే తమ కుమార్తె మృతదేహాన్ని వెంటనే తాము చూసే అవకాశం కూడా కల్పించలేదన్నారు. అందుకోసం దాదాపు 3 గంటలపాటు ఆసుపత్రిలో తమను వేచి ఉంచారని పేర్కొన్నారు. ఈ అంశంపై ఇప్పటికే కోర్టులో విచారణ జరిగింది. అందుకు కారణాలు ఏమిటని ఆసుపత్రి ఉన్నతాధికారులను ప్రశ్నించింది. ఇప్పటికే స్థానిక కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు ఈ కేసుపై స్పందించాయి. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వానికి ప్రశ్నలు సంధించాయి. అలాగే ఈ వ్యవహారంపై మమతా బెనర్జీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఛలో సెక్రటేరియట్‌కు పశ్చిమ బెంగా ఛత్ర సమాజ్ సభ్యులు మంగళవారం పిలుపునిచ్చారు. ఆ క్రమంలో వందలాది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు నిరసనగా బుధవారం బీజేపీ బంగాల్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్ సైతం హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. ఇక వైద్యురాలి హత్యాచారం కేసు దర్యాప్తు సీబీఐ చేపట్టిన విషయం విధితమే.

## సామాన్యులకు శుభవార్త.. సెప్టెంబర్ 1 నుంచి తగ్గనున్న గ్యాస్ సిలిండర్ ధర..!



వచ్చే నెల 1న ప్రభుత్వం సామాన్యులకు శుభవార్త చెప్పబోతోంది. గ్యాస్ సిలిండర్ ధరలతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. సెప్టెంబర్ 1 నుంచి ఇంటి అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.50.. వాణిజ్య సిలిండర్ల ధర రూ.60 నుంచి రూ.70 వరకు తగ్గుతుందని నేషనల్ మీడియా కథనాలు స్పష్టం చేస్తున్నాయి. ఆగస్టులో బిజినెస్-గ్రేడ్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల ధర రూ.8.50 పెరిగింది, జూలైలో రూ.30 తగ్గింది. గతేడాది రాఖీ, ఈ ఏడాది మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.300 తగ్గించింది. ఇప్పుడు దాని ధర మరో రూ.50 తగ్గితే.. రూ.760కే అందుబాటులోకి వస్తుంది. పీఎం ఉజ్వల యోజ కింద రాయితీ పొందేవారు రూ.460కే సిలిండర్‌ని ఇంటికి తీసుకెళ్లవచ్చు. గ్యాస్ సిలిండర్ రేట్లతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలు కూడా తగ్గనున్నట్లు సమాచారం. పెట్రోల్ లీటర్‌పై రూ.6, డీజిల్ లీటర్‌పై రూ.5 వరకు తగ్గనున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో పెట్రోల్ ధర లీటర్ రూ.100 దాటగా.. డీజిల్ ధర రూ.90 దాటింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు రేట్లు తక్కువగా ఉండటంవల్లే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# కంగన చేతిలో ఓడిపోయిన అభ్యర్థికి.. రాహుల్ కంటే ఎక్కువ ప్రైయారిటీ ఇచ్చిన కాంగ్రెస్..!

ఇటీవలే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రెండు స్థానాల్లో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ, కేరళలోని వయనాడ్ నుంచి పోటీ చేసి రెండు చోట్లా గెలుపొందారు. అయితే, ఈ ఎన్నికల్లో రాహుల్ కంటే.. బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయిన విక్రమాదిత్య సింగ్‌కే కాంగ్రెస్ పార్టీ ఎక్కువ ప్రియారిటీ ఇచ్చింది. ఎన్నికల ఫండ్ విషయంలో రాహుల్ కంటే విక్రమాదిత్యకే ఎక్కువ మొత్తం ఇచ్చింది. లోక్‌సభ ఎన్నికల కోసం తమ అభ్యర్థులకు ఫండ్ కింద ఎంత మొత్తం అందించామన్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి తెలియజేసింది. ఈ క్రమంలో రాహుల్‌కు రూ.1.40 కోట్లను ఇచ్చినట్లు తెలిపింది. ఒక్కోస్థానానికి రూ.70 లక్షలు చొప్పున రెండు స్థానాలకు కలిపి ఈ మొత్తాన్ని అందించినట్లు వెల్లడించింది. అయితే, పార్టీలోనే హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం మండి లోక్‌సభ స్థానం (%మీఖఅుఐ ంఖ్‌%) నుంచి పోటీ చేసిన విక్రమాదిత్య సింగ్ (%ఎఱఅఏతీఖఝుఎట్‌ఖ ూఱఅస్త్రష్ట%)కు అత్యధిక ఫండ్ అందించినట్లు తెలిపింది. ఏకంగా రూ.87 లక్షలు ఇచ్చినట్లు పేర్కొంది. అయితే, ఆ స్థానం నుంచి విక్రమాదిత్య సింగ్ ఓడిపోయిన విషయం తెలిసిందే. మండి నుంచి బాలీవుడ్ స్టార్ నటి, బీజేపీ నాయకురాలు కంగన రనౌత్ చేతిలో ఓటమి చవిచూశారు. అదేవిధంగా అమేథిలో బీజేపీ సిట్టింగ్ ఎంపీ స్మృతి ఇరానీని ఓడించిన కిషోరీలాల్ శర్మకు, కేరళ అలప్పుజ నుంచి పోటీ చేసిన కేసీ వేణుగోపాల్, మాణికం ఠాగోర్ (విరుధునగర్, తమిళనాడు), కర్ణాటకలోని గుల్బర్గా నుంచి బరిలోకి దిగిన రాధాకృష్ణ, పంజాబ్‌లోని ఆనంద్‌పూర్ సాహిబ్ నుంచి పోటీ చేసిన విజయ్ ఇందర్ సింగ్లాకు ఒక్కొక్కరికి రూ.70లక్షలు అందించినట్లు హస్తం పార్టీ తెలిపింది. ఇక ఈ ఎన్నికల్లో ఫండ్ కింద కాంగ్రెస్



సీనియర్ నేతలు ఆనంద శర్మకు రూ.46 లక్షలు, దిగ్విజయ్ సింగ్ రూ. 50 లక్షలు అందుకున్నారు. అయితే, ఇద్దరు నేతలూ ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. మరోవైపు రెండు స్థానాల్లో గెలుపొందిన రాహుల్.. రాయ్‌బరేలీ స్థానాన్ని అట్టే పెట్టుకున్నారు. వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు. అక్కడ ప్రియాంక గాంధీ పోటీ చేయనున్నట్లు తెలిసింది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com